RNI NO:APTEL/2014/58326

# నవతరం

సామాజిక, రాజకీయ తెలుగు దినపత్రిక

సంపుటి :177
పేజీలు: 04
సంచిక :177
వెల : 01/-
27 శనివారం
జూన్ 2026

ఎడిషన్ ఇన్ ఛార్జ్ : నవచైతన్య శిరిగిరి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, రాజమండ్రి

## విద్యావ్యవస్థలో మార్పు మీరే తేవాలి-లోకేశ్

- ఉపాధ్యాయులకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశం



అందరం కలిసి 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్' సాధిద్దామన్న లోకేశ్దరాష్ట్ర విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకురావడానికి ఉపాధ్యాయులే నాయకత్వం వహించాలని, అందరూ కలిసికట్టుగా కృషి చేసి 'ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'ను సాధించాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. ఇటీవల సింగపూర్ అధ్యయన యాత్రకు వెళ్లివచ్చిన 37 మంది ఉత్తమ ఉపాధ్యాయులతో ఆయన ఉండవల్లిలోని తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, సింగపూర్ పర్యటనలో బోధనా పద్ధతులను ఉపాధ్యాయులు మంత్రికి వివరించారు.

# తాళాలు వేయడం వెనుక ఎవరున్నారు?



- ఇలాంటి చర్యలతో జిల్లాకు ఏం ప్రయోజనం
- జిల్లా క్రికెట్ సంఘం నూతన అధ్యక్షుడు చొరవతో తాత్కాలిక ఉపశమనమా?

**శ్రీకాకుళం: జిల్లా క్రికెట్ సంఘంలో కొనసాగుతున్న అంతర్గత విభేదాలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. అండర్-19 మహిళలు, పురుషుల మల్టీడే జట్ల ఎంపికల సందర్భంగా శుక్రవారం జిల్లా క్రికెట్ సంఘం కార్యాలయానికి డబుల్ లాక్ వేయడంతో ఎంపికల ప్రక్రియ దాదాపు మూడు గంటల పాటు నిలిచిపోయింది. అనంతరం జిల్లా క్రికెట్ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ జోక్యంతో గేట్లు తెరుచుకోవడంతో సర్టిఫికెట్ పరిశీలన, నెట్ ప్రాక్టీస్ ద్వారా ఎంపికలు ప్రారంభమయ్యాయి.**




ఉదయం 7 గంటలకే జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు, తల్లిదండ్రులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నియమించిన సెలక్టర్లు, తాత్కాలిక సమన్వయ కమిటీ సభ్యులు ఆర్ట్స్ కళాశాల మైదానానికి చేరుకున్నప్పటికీ గేట్లు మూసి ఉండటంతో అసహనం వ్యక్తమైంది. ఈ ఘటనపై ఏసీఏ తాత్కాలిక సమన్వయ కమిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

ఇదే సమయంలో జిల్లా క్రికెట్ సంఘం పేరిట జూన్ 28న అండర్-19 బాలుర జట్టు ఎంపికలు నిర్వహిస్తామని మరో ప్రకటన విడుదల కావడం , మరో రెండు రోజులు గడువు ఉండడంతో కథ ఎలా జరుగుతుందో అన్న ఆలోచనలలో క్రీడాకారులు ఉన్నారు.. అయితే దీనిపై స్పందించిన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్, శ్రీకాకుళం జిల్లాలో క్రికెట్ కార్యకలాపాలు, జట్ల ఎంపికల నిర్వహణ బాధ్యత ఇప్పటికే తాము నియమించిన తాత్కాలిక క్రికెట్ సమన్వయ కమిటీకే అప్పగించామని స్పష్టం చేసింది. ఆ కమిటీ ఆధ్వర్యంలో కాకుండా జరిగే ఎలాంటి ఎంపికలకూ ఏసీఏ గుర్తింపు ఉండదని తెలిపింది. అధికారిక ప్రకటనలు సమన్వయ కమిటీ ద్వారానే విడుదలవుతాయని, క్రీడాకారులు, తల్లిదండ్రులు అనధికారిక ఎంపికల విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఏసీఏ సూచించింది. ఈ పరిణామాలతో జిల్లా క్రికెట్లో తీవ్ర అయోమయం నెలకొంది. సంఘంలోని విభేదాల ప్రభావం క్రీడాకారుల భవిష్యత్తుపై పడుతోందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా క్రికెట్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సమస్యను వెంటనే పరిష్కరించి, అధికారిక ఎంపికలపై స్పష్టత ఇవ్వాలని క్రీడా వర్గాలు కోరుతున్నాయి. అయితే తాళాలు వేయడం వెనుక ఎవరున్నారు. ఇవన్నీ యాదృశ్చికంగా జరిగిందా అన్న విషయం ఆ పరమేశ్వరుడికే ఎరుక. ఇక ఈ రెండు సంఘాలు యుద్దాలు భవిష్యత్ లో ఎలా ఉంటాయో ,లేక సర్దుమనుగుతాయో వేచి చూడాల్సిందే.

## తిరుమలను దర్శించుకున్న ఏపీ డీజీపీ

తిరుమల
: తిరుమలలోని వేంకటేశ్వర స్వామిని ఏపీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీశ్కుమార్ గుప్తా శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. అంతకు ముందు అర్చకులు, అధికారులు డీజీపీకి స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం టీటీడీ ఈవో రవిచంద్ర శ్రీవారి ప్రసాదాలు, తీర్థప్రసాదాలు, ల్యామినేట్చేసిన స్వామివారి ఫోటోను అందజేశారు. రంగనాయకుల మండపంలో ఆలయ వేదపండితులు వేదపండితులు డీజీపీని ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీవీఎస్వో మురళీకృష్ణ, ఆలయ డీఈవో లోకనాథం పాల్గొన్నారు.



## జగన్ బంగీ జంప్

ఆ విషయం అడుగుతానన్న కేటీఆర్



కలిసినప్పుడు జగన్ను అడుగుతానన్న కేటీఆర్ కేసీఆర్ మౌనాన్ని గోడకు వేలాడుతున్న తుపాకీతో పోల్చిన కేటీఆర్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ ను ఉద్దేశించి చేసిన సరదా వ్యాఖ్యలు ప్రస్తుతం ఆసక్తికరంగా మారాయి. కేటీఆర్ మాట్లాడుతూ, గతంలో జగన్ చేసిన బంగీ జంప్ గురించి ప్రస్తావించారు. తనకు సాహసకృత్యాలంటే ఇష్టమని, భవిష్యత్తులో స్కైడైవింగ్ చేయాలని ఉందని, అయితే బంగీ జంప్ అంటే మాత్రం ఎంతో భయమని ఆయన వెల్లడించారు.

# ఈ వారంలోనే కేంద్ర క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ



రాష్ట్రపతిని కలిసిన అమిత్ షా ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని మంత్రివర్గంలో కీలక మార్పులు జరగబోతున్నట్లు సమాచారం. ఈ వారమే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అంశంపై వివరించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలోని మంత్రివర్గంలో కీలక మార్పులు జరగబోతున్నట్లు సమాచారం. ఈ వారమే మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ చేపట్టబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ అంశంపై వివరించేందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా కలిశారు. మరోవైపు బీజేపీలోనూ సంస్థాగత నిర్మాణంలో మార్పులు జరగనున్నాయి. కేంద్రం మంత్రివర్గంతోపాటు బీజేపీ కేంద్ర పదవుల్లోనూ మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. దీనిపై బీజేపీ జాతీయాధ్యక్షుడు నితిన్ నబీన్ చర్చలు, సంప్రదింపులు జరుపుతున్నారు.

# డ్రగ్స్ వద్దు బ్రో

యువతకు పిలుపునిచ్చిన సీఎం చంద్రబాబు



అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు సామాజిక మాధ్యమం ఎక్స్ ద్వారా సందేశం ఇచ్చారు. డ్రగ్స్పై పోరాటం అంటే యువత భవిష్యత్తును కాపాడటమే అని అన్నారు. ఏపీలో డ్రగ్ ట్రాఫికింగ్పై కఠిన చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. డ్రగ్స్ అక్రమ రవాణాదారులను చట్టం ముందు నిలబెడతామని అన్నారు. డ్రగ్స్ మహమ్మారి బారినపడ్డ వారికి అన్ని విధాలా సహాయం అందించి సాధారణ జీవితంలోకి తీసుకువస్తామన్నారు. గౌరవప్రదమైన పునరావాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఏపీలో డ్రగ్స్కు చోటు లేదని సీఎం స్పష్టం చేశారు. డ్రగ్ ట్రాఫికింగ్పై జీరో టాలరెన్స్ విధానంతో ప్రభుత్వం ముందుకు వెలుతోందన్నారు. ప్రతి కుటుంబానికి సురక్షిత భవిష్యత్తు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రచారానికి ప్రజలంతా సహకరించాలని పిలుపునిస్తూ.. డ్రగ్స్ వద్దు బ్రో హాష్ ట్యాగ్కు తన పోస్ట్ను సీఎం చంద్రబాబు ట్యాగ్ చేశారు.అనంతరం జరిగే బహిరంగ సభలో సీఎం ప్రసంగిస్తారు. ఆ తర్వాత స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో 'గార్డెన్ మీటింగ్'లో పాల్గొని అభివృద్ధి అంశాలపై చర్చిస్తారు. ప్రాజెక్ట్ నిర్వాసితులకు ఆయన పరిహారం చెక్కులను పంపిణీ చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:20 వరకు నిర్వాసితులతో ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకుంటారు. డ్రగ్స్ మహమ్మారి బారినపడ్డ వారికి అన్ని విధాలా సహాయం అందించి సాధారణ జీవితంలోకి తీసుకువస్తామన్నారు.సాయంత్రం 5:15 గంటలకు అక్కడి నుంచి హెలికాప్టర్లో గుంటూరుకు తిరుగుపయనమవుతారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

# యువత మత్తుకు బానిస కావొద్దు -(వాకర్స్ పిలుపు)




**శ్రీకాకుళం ,జూన్26**... మాదకద్రవ్యాల బారిన పడుతున్న యువతను అప్రమత్తం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు గేదెల ఇందిరా ప్రసాద్, వాకర్స్ ఇంటర్నేషనల్ డిప్యూటీ గవర్నర్....శాసపు జోగినాయుడు , ఏరియా వైస్ ప్రెసిడెంట్ పిజీ గుప్తాలు.. అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీకాకుళం నగరం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు గేదెల ఇందిరా ప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల వ్యసనం వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజం తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. విద్యార్థులు, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, సామాజిక సేవల వైపు దృష్టి సారించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలపై నిరంతర పర్యవేక్షణ ఉంచాలని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో మాదకద్రవ్యాలపై అవగాహన పెంచాలని కోరారు. ప్రభుత్వం, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమిష్టిగా కృషి చేసినప్పుడే మాదకద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా స్టార్ వాకర్స్ క్లబ్ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు మాట్లాడుతూ... మాదకద్రవ్యాలు వ్యక్తిని మాత్రమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీసే సామాజిక రుగ్మత అని అన్నారు. యువత తమ లక్ష్యాలను సాధించాలంటే మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు క్రీడలు, వ్యాయామం, యోగా, పుస్తక పఠనం వంటి సానుకూల అలవాట్లను పెంపొందించుకోవాలని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి గ్రామంలో, ప్రతి విద్యాసంస్థలో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఆరోగ్యవంతంగా, బాధ్యతాయుతంగా ఎదిగితేనే దేశ భవిష్యత్తు బలపడుతుందని పేర్కొన్నారు. అనంతరం మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా క్లబ్ సభ్యులు, వాకర్స్, విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్టార్ వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు గేదెల లక్ష్మి, స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు గోలీ ఉమామహేశ్వరరావు, స్టార్ వాకర్స్ క్లబ్ సభ్యులు, వాకర్స్, యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత ఆలయంలో వైభవంగా శుక్రవారం విశేష పూజలు



- సుప్రభాత సేవ నుంచి మహాహారతి వరకు ప్రత్యేక ఆరాధనలు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు.. కుంకుమ పూజలు, ప్రత్యేక అర్చనలు - రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు ఒడిశా నుంచి కూడా భక్తుల రాక - ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహణ - అమ్మవారి అనుగ్రహంతో సంతానం పొందిన రెండు కుటుంబాలకు వేద ఆశీర్వచనాలు



**నవతరం శ్రీకాకుళం:**

పాత శ్రీకాకుళంలోని శ్రీ సంతోషిమాత అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం విశేష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. లోకకల్యాణం, భక్తజన శ్రేయస్సు, సమస్త మానవాళి సుఖశాంతి కోసం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, పారాయణాలు నిర్వహించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాల్లో క్షీరాభిషేకం, విశేష పుష్పాలంకరణ, త్రికాల అర్చనలు, శ్రీ సూక్త విధానంలో షోడశోపచార సహిత సహస్రనామార్చన, కుంకుమ పూజలు, శ్రీదేవీ ఖడ్గమాల, శ్రీ సూక్తం, దుర్గా సూక్తం, కనకధారా స్తోత్రం, లలితా సహస్రనామ పారాయణం, మహానివేదన, మహాహారతి, వేద పారాయణం, వేద ఆశీర్వచనాలు ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు ఆగమ ప్రవర దైవజ్ఞ బ్రహ్మశ్రీ మోదుకూరి కిరణ్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో జరిగాయి. విజయవాడ, చీరాల, ఒంగోలు, విశాఖపట్నం, అనకాపల్లి, తుని, రాజమహేంద్రవరం, విజయనగరం, అలాగే ఒడిశా రాష్ట్రం నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కుంకుమ పూజలు, ప్రత్యేక అర్చనలు, ఉద్యాపనలు, కేశఖండనలు నిర్వహించుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లుకలాపు ప్రసన్న కుమార్ దంపతులు, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి ప్రమిల, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తనయుడు దంపతులు, పలువురు అధికారులు, ప్రముఖులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అమ్మవారి అనుగ్రహంతో సంతాన భాగ్యం పొందిన రెండు కుటుంబాలు తమ శిశువులను అమ్మవారి పాదాల వద్ద ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారిని దర్శించుకుంటే వివాహం, సంతానం, ఐశ్వర్యం, ఉద్యోగం, ఆరోగ్యం, వ్యాపారాభివృద్ధి వంటి కోరికలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసం. దీంతో ప్రతి శుక్రవారం ఈ దేవస్థానానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది.

# పల్స్ పోలియో విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి -లయన్ పొన్నాడ రవికుమార్

**(శ్రీకాకుళం నగరం - )**



జూన్ 28న నిర్వహించే జాతీయ పల్స్ పోలియో టీకా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని జిల్లా ఐపీపీఐ సమన్వయ కమిటీ సభ్యుడు, లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 316ఏ జిల్లా పర్యావరణ చైర్మన్ లయన్ పొన్నాడ రవికుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం శ్రీకాకుళం నగరం గాంధీ మందిర స్మృతి వనంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “రెండు చుక్కలే... జీవితాంతం రక్షణ“ అనే నినాదంతో ప్రభుత్వం చేపడుతున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించడం ద్వారా పోలియో వంటి ప్రమాదకర వ్యాధిని పూర్తిగా నివారించవచ్చన్నారు. డాక్టర్ జామి బీమ్ శంకర్ మాట్లాడుతూ జూన్ 28న తొలి రోజు జిల్లాలో ఏర్పాటు చేసిన పోలియో బూత్‌లలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని, అనంతరం 2 రోజుల పాటు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి మిగిలిన చిన్నారులకు టీకా అందిస్తారని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నా, జ్వరంతో బాధపడుతున్నా లేదా గతంలో పలుమార్లు పోలియో చుక్కలు వేసుకున్నా, ఈసారి కూడా తప్పనిసరిగా చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పోలియో రహిత భారతదేశ నిర్మాణంలో ప్రతి కుటుంబం తన వంతు బాధ్యతగా ఈ కార్యక్రమంలో పాల్గొని చిన్నారుల ఆరోగ్య భవిష్యత్తును కాపాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వక్తలు, ప్రముఖులు, స్మృతివనం కమిటీ బృందం, స్థానికులు పాల్గొన్నారు.

# సింగుపురంలో నిలమ్మ తల్లి సంబరాలకు ముహూర్తం ఖరారు




- గ్రామ పెద్దలు, పురోహితుల నిర్ణయం..
- అన్ని వర్గాల ప్రజల సమక్షంలో ఏర్పాట్లపై విస్తృత చర్చ

**శ్రీకాకుళం రూరల్ :**

సింగుపురం గ్రామ దేవత నిలమ్మ తల్లి సంబరాల నిర్వహణకు సంబంధించిన తేదీలను గ్రామ పెద్దలు, గ్రామ పురోహితులు సమావేశమై ఖరారు చేశారు. నిర్ణయం ప్రకారం జూన్ 30న (మంగళవారం) ఆశిరమ్మ తల్లి ముర్రాట, జూలై 3న (శుక్రవారం) నూకాలమ్మ తల్లి ముర్రాట, జూలై 9న (గురువారం) నిలమ్మ తల్లి సంబరాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా సింగుపురం గ్రామ సర్పంచ్, హటకేశ్వర స్వామి ఆలయ అనువంశిక ధర్మకర్త గుండ ఆదిత్య నాయుడు గారి నివాసంలో సమావేశం నిర్వహించి సంబరాల ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశానికి గ్రామంలోని అన్ని వీధుల పెద్దలు, అన్ని కులాల ప్రతినిధులు, గ్రామస్థులు పెద్ద ఎత్తున హాజరై తమ సూచనలు, అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశం సానుకూల వాతావరణంలో ముగియగా, నిలమ్మ తల్లి సంబరాలను సంప్రదాయబద్ధంగా, వైభవంగా నిర్వహించేందుకు గ్రామ ప్రజలంతా ఐక్యంగా సహకరించాలని నిర్ణయించారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణను గౌరవించాలి



- బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.పైడి.సిందూర (శ్రీకాకుళం. -)

ప్రజాస్వామ్య పరిరక్షణను అందరం గౌరవించాలని, బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు డా.పైడి.సిందూర అన్నారు. స్థానిక బిజెపి కార్యక్రమంలో గురువారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో డా.పైడి.సిందూర ఈఎన్టి మాట్లాడుతూ దేశంలో 1975 జూన్ 25న నాటి ప్రధాని ఇందిరా గాంధీ అత్యవసర పరిస్థితిని (ఎమర్జెన్సీ) విధించారని, ఈ చీకటి కాలాన్ని గుర్తుచేసుకుంటూ, అప్పటి బాధితులను, ప్రజాస్వామ్య పరిరక్షణను గౌరవిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా జూన్ 25వ తేదీని ‘రాజ్యాంగ హత్యా దినం’ ప్రకటించిందన్నారు. అంతర్గత భద్రతకు ముప్పు ఉందనే కారణంతో అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ ప్రకటనపై సంతకం చేశారని, పత్రికా స్వేచ్ఛను అణచివేయడం, ప్రాథమిక హక్కులను రద్దు చేయడం, ప్రతిపక్ష నాయకులను పెద్దఎత్తున జైళ్ళకు పంపడం వంటి పరిణామాలు జరిగాయన్నారు. వక్తలుగా పాల్గొన్న డా.సంయుక్త, ఆర్ఎస్ఎస్ రమణ మూర్తి మాట్లాడుతూ ఎమర్జెన్సీ దినాన్ని అందరం గుర్తుచేసుకోవాలని, నేడు బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో స్మరించుకోవడం ఆనందంగా ఉందని, మహానీయుల త్యాగాల ఫలితమే నేటి దేశ పురోహతన్నారు. అనంతరం హాజరైన అతిధులను సగౌరవంగా దుస్సాలువాలతో సత్కరించి, చిరు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్ ఏ1తేజ బాబు, బీజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం.తేజేశ్వర రావు, బిజెపి మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు ముత్యాల.గౌతమి, జనరల్ సెక్రటరీ పద్మ, బీజేపీ పూర్వపు జిల్లా అధ్యక్షులు బిర్లంగి.ఉమా మహేశ్వర రావు, అట్టాడ.రవిబాబ్జి, పూడి.తిరుపతిరావు, ఎస్.ఉమా మహేశ్వరీ, ఆర్ఎస్ఎస్ సభ్యులు హాటకేష్, కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

- సంకుజోడు ప్రధాన కాలువలో ముమ్మరంగా పూడికతీత పనులు
- సాగు చివరి భూములకూ నీరందించడమే లక్ష్యం
- పనులను ప్రారంభించిన మాజీ సర్పంచ్ బమ్మిడి కర్రయ్య, గ్రామ నాయకులు



**నవతరం పలాస**

వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా సంకుజోడు ప్రధాన కాలువలో పూడికతీత పనులను ప్రారంభించారు. కాలువలో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా చివరి ఆయకట్టు భూములకు కూడా సాగునీరు అందేలా చర్యలు చేపట్టారు. ఈ పనులను మఖరజోల మాజీ సర్పంచ్, యూనిట్ కన్వీనర్ బమ్మిడి కర్రయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు గెడ్డవలస తిరుపతి, నాయకుడు రంజిత్ ప్రారంభించి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సకాలంలో పూడికతీత పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులను వేగంగా పూర్తి చేసి సాగునీటి సరఫరాను పునరుద్ధరిస్తామని పేర్కొన్నారు. కాలువ పూడిక తొలగింపుతో ఈ ఖరీఫ్‌లో రైతులకు సాగునీటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. పూడికతీత పనులు పూర్తయితే ఈ ఏడాది పంటలకు తగినంత సాగునీరు అందుతుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# తుంగభద్రకు కొత్త గేట్లు -రైతులకు భరోసా



**నవతరం, శ్రీకాకుళం:**

తుంగభద్ర డ్యామ్‌కు 33 కొత్త గేట్ల ఏర్పాటు అభినందనీయం: సవలపురపు వెంకటరమణ మాదిగ కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్ర కూటమి ప్రభుత్వాల సమన్వయంతో జలవనరుల భద్రతకు పెద్దపీట మూడు రాష్ట్రాల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని వెంకటరమణ మాదిగ అభిప్రాయం జలవనరుల అభివృద్ధిలో ఇదే సహకార స్ఫూర్తి కొనసాగాలని ఆకాంక్ష తుంగభద్ర డ్యామ్‌కు 33 కొత్త గేట్లను ఏర్పాటు చేయడం దేశ జలవనరుల భద్రతకు, రైతుల సంక్షేమానికి ఎంతో ఉపయోగపడే నిర్ణయమని తెలుగు దేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సవలపురపు వెంకటరమణ మాదిగ పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సమన్వయంతో చేపట్టిన ఈ కార్యక్రమం మూడు రాష్ట్రాల రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూర్చనుందని ఆయన అన్నారు. శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, గతంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా అనేక ప్రాజెక్టుల్లో నిర్వహణ సక్రమంగా జరగక రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్‌కు కొత్త గేట్ల ఏర్పాటు ద్వారా నీటి నిర్వహణ మరింత సమర్థవంతంగా జరిగి, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సమన్వయంతో డ్యామ్‌కు 33 కొత్త గేట్లను ఏర్పాటు చేయడం జాతీయ సమైక్యతకు నిదర్శనమని అన్నారు. ఈ చర్యతో మూడు రాష్ట్రాల్లోని లక్షలాది మంది రైతులకు సాగునీటి భద్రత కల్పించడంతో పాటు ప్రజలకు కూడా మేలు జరుగుతుందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోందని వెంకటరమణ మాదిగ పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం చంద్రబాబు నాయుడు గతంలో చేసిన కృషిని గుర్తు చేస్తూ, నేడు అదే స్ఫూర్తితో రాష్ట్రాల మధ్య సమన్వయం సాధించి జలవనరులను పరిరక్షించే చర్యలు చేపట్టడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య జలవనరులు సహా ప్రజా ప్రయోజన అంశాల్లో ఇదే సహకార స్ఫూర్తి కొనసాగాలని, రైతుల సంక్షేమం, రాష్ట్రాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వాలు కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు ప్రజలు మద్దతుగా నిలవాలని సవలపురపు వెంకటరమణ మాదిగ పిలుపునిచ్చారు.

# వందేమాతరం స్వాతంత్ర్య స్ఫూర్తిజ్వాల



- గాంధీ మందిరంలో బంకించంద్ర జయంతి వేడుకలు



**శ్రీకాకుళం:**

వందేమాతరం స్వాతంత్రోద్యమంలో భారతీయులకు స్ఫూర్తి జ్వాలగా నిలిచిందని వక్తలు పేర్కొన్నారు. బ్రిటీష్ పాలకుల దురాఘాతాలను ఎదిరించేందుకు వందేమాతరం నినాదం అందరినీ ఏకం చేసిందన్నారు. శ్రీకాకుళం నగరం గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు స్మృతి వనంలో వందే మాతరం గేయ రచయిత బంకించంద్ర ఛటోపాధ్యాయ 188వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. బంకించంద్ర విగ్రహదాత డాక్టర్ నిక్కు అప్పన్నతో పాటు గాంధీ మందిర ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు పూలమాలలు వేసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిక్కు అప్పన్న, సురంగి మోహన్‌రావు, ఎం.ప్రసాదరావు, డాక్టర్ జామి భీమశంకర్ మాట్లాడుతూ బంకించంద్రఛటర్జీ రచించిన ఆనందమఠ్ నుంచి వందే మాతరం గేయాన్ని రూపొందించారన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో వందేమాతరం శక్తివంతంగా వినియోగించారని, ప్రతి భారతీయుడు వందేమాతరం గేయం ఆలపిస్తుండడంతో బ్రిటీష్ వారు దానిపై నిషేదం విధించారన్నారు. భారతీయులకు నాటి నుంచి నేటి వరకు వందే మాతరం స్ఫూర్తిమంత్రంగా నిలవడం గొప్ప విశేషమన్నారు. భరతజాతిని ఏకం చేస్తూ వందేమాతరం బ్రిటీష్ గుండెల్లో అగ్నిజ్వాలలు రేపిందన్నారు. అనంతరం బంకించంద్రఛటర్జీ గొప్పతనాన్ని వివరిస్తూ అవధాన పండితులు పైడి హరనాధరావు గేయాలు ఆలపించారు. విగ్రహదాత నిక్కు అప్పన్నకు గాంధీ మందిర కమిటీ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు చౌదరి రాధాకృష్ణ, కొంక్యాన మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్, పొన్నాడ రవికుమార్, మహిబుల్లాఖాన్, పందిరి అప్పారావు, గుత్తు చిన్నారావు, జి.నాగేశ్వరరావు, పెంకి చైతన్యకుమార్, బుడుమూరు సూర్యారావు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం అండ





- టెక్కలి నియోజకవర్గంలో 23 మోపెడ్ వాహనాల పంపిణీ
- 75 శాతం రాయితీతో ఐస్‌బాక్స్‌లతో కూడిన వాహనాలు అందజేత
- ఆర్థికంగా ఎదగడానికి పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : మంత్రి అచ్చెన్నాయుడు

**నవతరం కోటబొమ్మాళి**

గిరిజనుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళిలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గానికి చెందిన గిరిజన మత్స్యకారులకు ఐస్‌బాక్స్‌లతో కూడిన 23 రెండు చక్రాల మోపెడ్ వాహనాలను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సామాజిక, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కేంద్ర సహాయ ఉప పథకాన్ని అమలు చేస్తోందన్నారు. గిరిజన మత్స్యకారులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.సీతంపేట ఐటీడీఏ పరిధిలోని 16 సబ్‌ప్లాన్ మండలాల్లో మొత్తం 69 యూనిట్ల మోపెడ్ వాహనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒక్కో యూనిట్ విలువ రూ. 1,14,100 కాగా, 75 శాతం రాయితీగా రూ. 85,575 ప్రభుత్వం అందజేస్తోందని, లబ్ధిదారులు 25 శాతం రూ. 28,525 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని వివరించారు.టెక్కలి నియోజకవర్గానికి 23 యూనిట్లు మంజూరయ్యాయని, అందులో నందిగామ మండలానికి 13, సంతబొమ్మాళి మండలానికి 3, టెక్కలి మండలానికి 7 యూనిట్లు కేటాయించి లబ్ధిదారులకు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎం. కృష్ణమూర్తి, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, మత్స్యశాఖ ఉపసంచాలకులు టి. సుమలత, సహాయ సంచాలకులు డి. గోపీకృష్ణ, టెక్కలి మత్స్యకార అభివృద్ధి అధికారి ధర్మరాజ్ పాత్రో, స్వర్ణ గ్రామ సిబ్బంది, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌డబ్ల్యూజే వినతి -అధికారుల హామీ



- పెండింగ్ అక్రిడేషన్లు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడి
- చిన్న, మధ్యతరహా పత్రికల ఎంపానెల్‌మెంట్‌కు చర్యలు
- వెటరన్ జర్నలిస్టుల సంక్షేమం, పెన్షన్ అంశాలపై ప్రభుత్వ దృష్టికి వినతి

**నవతరం ప్రతినిధి, విజయవాడ:**

రాష్ట్రంలోని జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను అత్యవసరంగా పరిష్కరించాలని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే-1951) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రభుత్వాన్ని కోరింది. జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించడం, చిన్న, మధ్యతరహా పత్రికలకు ఎంపానెల్‌మెంట్ కల్పించడం, వెటరన్ జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు, పెన్షన్ అమలు చేయడం వంటి ప్రధాన డిమాండ్లతో రాష్ట్ర పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యచంద్రకు శుక్రవారం విజయవాడలో వినతిపత్రం అందజేసింది. జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఎన్. ఈశ్వరరావు నాయకత్వంలోని ప్రతినిధి బృందం అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యచంద్రను ఆయన కార్యాలయంలో కలిసి రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించింది. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరింది. అక్రిడేషన్లపై స్పష్టత ఈ సందర్భంగా అసిస్టెంట్ డైరెక్టర్ సూర్యచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక శాతం అక్రిడేషన్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. మిగిలిన జిల్లాల్లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా జిల్లా అక్రిడేషన్ కమిటీల ద్వారా త్వరలో పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అక్రిడేషన్ ప్రక్రియను పూర్తి చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. చిన్న పత్రికలకు ఊరట చిన్న, మధ్యతరహా పత్రికల ఎంపానెల్‌మెంట్ అంశంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సూర్యచంద్ర తెలిపారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఉన్నతాధికారులు పలుమార్లు సమీక్షించారని, త్వరలో తుది నిర్ణయం తీసుకుని అర్హత కలిగిన పత్రికలకు ఎంపానెల్‌మెంట్ కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. వెటరన్ జర్నలిస్టుల సంక్షేమంపై చర్చ వెటరన్ జర్నలిస్టుల సంక్షేమం, సంక్షేమ పథకాల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఇప్పటికే పెద్ద సంఖ్యలో దరఖాస్తులు అందాయని, రాష్ట్రస్థాయి కమిటీ సమావేశంలో వాటిని పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పెన్షన్ అమలుపై వినతి ఇతర రాష్ట్రాల్లో అమలులో ఉన్న వెటరన్ జర్నలిస్టుల పెన్షన్ విధానాన్ని ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని ఐఎఫ్‌డబ్ల్యూజే-1951 ప్రతినిధి బృందం కోరింది. జిల్లాల నుంచి పెన్షన్ కోసం అనేక విజ్ఞప్తులు వస్తున్నాయని అధికారులు అంగీకరించారని, ఈ అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఎలక్ట్రానిక్ మీడియా ఎంపానెల్‌మెంట్‌పైనా చర్చ అనంతరం సమాచార శాఖ సాంకేతిక అధికారి సుధాకర్‌ను కూడా ప్రతినిధి బృందం కలిసి ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు సంబంధించిన ఎంపానెల్‌మెంట్ అంశాలపై చర్చించింది. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి అర్హత కలిగిన సంస్థలకు అవకాశం కల్పించాలని కోరింది. ఈ సమావేశంలో ఐఎఫ్‌డబ్ల్యూజే-1951 జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎన్. ఈశ్వరరావు, కుంచి అప్పలస్వామి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి కనకాల రామారావు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఐఎఫ్‌డబ్ల్యూజే-1951 ప్రతినిధి బృందం మాట్లాడుతూ, "జర్నలిస్టుల సంక్షేమమే ప్రజాస్వామ్య బలోపేతానికి పునాది. అక్రిడేషన్లు, ఎంపానెల్‌మెంట్, సంక్షేమ పథకాలు, పెన్షన్ వంటి పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి" అని ప్రభుత్వాన్ని కోరింది.

# డ్రగ్స్‌కు 'నో'.. మంచి జీవితానికి 'ఎస్'







**- మాదకద్రవ్యాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది: రోటేరియన్ సప్పటి వసంతరావు**

**నవతరం ప్రతినిధి, రాజాం, జూన్ 26:**

మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన, విలువలతో కూడిన జీవితాన్ని ఎంచుకోవాలని రోటేరియన్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ సప్పటి వసంతరావు యువతకు పిలుపునిచ్చారు. క్షణిక ఆనందం కోసం మాదకద్రవ్యాలకు బానిసైన యువకులు తమ ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ జీవితం, సమాజంలో గౌరవాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం జీఎంఆర్ నేరేడు శిక్షణా కేంద్రంలో ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నేరేడు సంచాలకులు ఎం. రాజేష్ పర్యవేక్షణలో యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వసంతరావు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వల్ల మెదడు, గుండె, కాలేయం వంటి కీలక అవయవాలు దెబ్బతింటాయని, మానసిక ఆందోళన, నిరాశ, హింసాత్మక ప్రవర్తన వంటి తీవ్ర పరిణామాలు ఎదురయ్యే అవకాశముందని తెలిపారు. అలాగే హెచ్ఐవీ, హెపటైటిస్ వంటి అంటువ్యాధులు సోకే ప్రమాదం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులు, చదువుపై ఆసక్తి తగ్గడం, అనుమానాస్పద స్నేహితుల పరిచయాలు, తరచూ అధికంగా డబ్బు అడగడం వంటి లక్షణాలను గమనించి వెంటనే స్పందించాలని సూచించారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని అన్నారు.యువత క్రీడలు, యోగా, పుస్తక పఠనం, సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మాదకద్రవ్యాల వంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండవచ్చని సూచించారు.అనంతరం శిక్షణార్థులతో "డ్రగ్స్‌కు నో చెప్పి.. ఆరోగ్యకరమైన జీవితానికి కట్టుబడి ఉంటాం" అనే ప్రతిజ్ఞను రోటేరియన్ సప్పటి వసంతరావు చేయించారు.ఈ కార్యక్రమంలో శిక్షణ, ఉపాధి అధికారి ఎం. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# చిక్కుల్లో మెట్రో స్వాధీనత అభివృద్ధిలో అంగలు వేస్తున్న హైదరాబాద్

**నవతరం ప్రతినిధి,**

నగరానికి తలమానికంగా నిలువాల్సిన మెట్రో రైల్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన సంక్షోభంలో చిక్కుకుని పట్టాలు తప్పుతున్నది. ఈ అత్యాధునిక రవాణా వ్యవస్థ సీఎం రేవంత్‌రెడ్డి మొదలుపెట్టిన స్వాధీన ప్రహసనంతో అవస్థలు పడుతున్నది. ఒకరకంగా చెప్పాలంటే త్రిశంకుస్వర్గంలో వేలాడుతున్నది. అభివృద్ధిలో అంగలు వేస్తున్న హైదరాబాద్ నగరానికి తలమానికంగా నిలువాల్సిన మెట్రో రైల్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించిన సంక్షోభంలో చిక్కుకుని పట్టాలు తప్పుతున్నది. ఈ అత్యాధునిక రవాణా వ్యవస్థ సీఎం రేవంత్‌రెడ్డి మొదలుపెట్టిన స్వాధీన ప్రహసనంతో అవస్థలు పడుతున్నది. ఒకరకంగా చెప్పాలంటే త్రిశంకుస్వర్గంలో వేలాడుతున్నది. సీఎం దుందుడుకు, దుస్సాహసిక నిర్ణయాలే ఇందుకు తార్కాణం. సర్కార్ వైఖరితో విసిగిపోయిన ఎల్ అండ్ టీ కాడి పడేసేందుకు సిద్ధమైంది. రెండో దశ విస్తరణ మాటేమోగానీ మొదటి దశను నడపడం తన వల్ల కాదంటూ చేతులెత్తేసింది. దాంతో పాలక ప్రభుత్వమే మెట్రోను స్వాధీనం చేసుకుంటుందని రేవంత్ అనాలోచితంగా ప్రకటించడం అందర్నీ విస్మయపరిచింది. ఒకప్పుడు పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ పద్ధతిలో మొదలుపెట్టిన ప్రాజెక్టును ప్రభుత్వం ఉన్నపళంగా చేపట్టాల్సిన అవసరం ఏమిటి? అనేది ప్రశ్న. పైగా స్వాధీనానికి పరిహారంగా రూ.13,538 కోట్లు ఎల్ అండ్ టీకి చెల్లించాలని, అదీ అప్పుచేసి ఇవ్వాలనుకోవడం భావ్యమా? అనేది మరో ప్రశ్న. మెట్రో పరిధిలోని వేల కోట్ల ఆస్తుల పందేరం కోసమే ఈ తతంగానికి తెరతీశారని ఆరోపణ ఉన్నది. ఆశ బారెడు ఉండొచ్చు. అయితే అందుకు తగ్గ ఆచరణ లేకపోతే అసలుకే ఎసరు వస్తుంది. మెట్రో రైల్ విషయంలో అదే జరిగింది. మెట్రోకు పరిహారం చెల్లిస్తామని ప్రభుత్వం ఒప్పందమైతే చేసుకున్నది. కానీ అందుకు అవసరమైన అప్పును సాధించడంలో దారుణంగా విఫలమైంది. ఆస్తుల మదింపు, లాభనష్టాల బేరీజు లేకుండానే భారత రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్ఎఫ్‌సీ) రుణం కోసం దరఖాస్తు చేస్తే అది కాస్తా తిరస్కరణకు గురైంది. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వల్లే రుణం ఆగిపోయిందని రుసరుసలాడటం, మీ చేతకానితనం వల్లే రుణం మంజూరు కాలేదని ఆయన ఎదురు దాడికి దిగడం ఓ ప్రహసనం. ఇంత జరిగాక అదే కిషన్‌రెడ్డిని వెంటపెట్టుకుని ఢిల్లీకి వెళ్లి రుణం కోసం సీఎం పైరవీలు చేయడం విడ్డూరం. స్వరాష్ట్ర సాధన నాటికి మెట్రో పనులు మొదలై నత్తనడక నడుస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ ప్రోత్సాహంతో పనులు వేగం పుంజుకొని 2017లో మెట్రోరైల్ పట్టాలెక్కింది. మెట్రో విస్తరణకు కేసీఆర్ హయాంలోనే పునాదులు పడ్డాయి. కొవిడ్ కాలంలో సంస్థ ఎదుర్కొన్న నష్టాలను తగ్గించేందుకు గత సర్కార్ రూ.100 కోట్ల సాయం కూడా ప్రకటించింది. మొదటి దశను సజావుగా కొనసాగనిస్తూ, రెండో దశకు సిద్ధం కావాల్సిన తరుణంలో మొత్తమంతా తలకిందులు చేస్తూ సర్కార్ స్వాధీనానికి రేవంత్ ఒంటెత్తు పోకడలతో పరుగులు పెట్టారు. 'అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి' అనేట్టుగా రుణం రాకపోవడంతో బోల్తాపడ్డారు. ఇంతకూ రుణం ఎప్పుడొస్తుందో తెలియదు గానీ ఈలోగా బ్యాంకుకు నెలనెలా వడ్డీ కట్టక తప్పని పరిస్థితి. అదికాస్తా తడిసి మోపెడవుతున్నది. ఈనెల15 నాటికి సర్కార్ రూ.130 కోట్లు మిత్తీ రూపంలో చెల్లించాల్సి వచ్చింది. తనకు చెందాల్సిన భూమిని సర్కార్ వేలం వేసిందని అంటూ కోర్టుకు వెళ్లినందుకు ఎస్బీఐ మీద సీఎం నిర్వేతుకంగా కక్షగట్టారు. సర్కార్ ఖాతాలన్నీ ఉపసంహరించుకుని ప్రతీకారం తీర్చుకోబోతున్నారని వార్తలు వెలువడ్డాయి. ఇప్పుడు అదే బ్యాంకు అనుబంధ సంస్థ అయిన ఎస్బీఐ క్యాప్స్‌కు తాజాగా మదింపు బాధ్యతను అప్పగించాల్సి రావడం వైపరీత్యం. కొత్తగా జరిపే మదింపులో సంస్థ విలువ తగ్గినట్టుగా తేలితే ప్రభుత్వం ఎల్ అండ్ టీతో కుదుర్చుకున్న ఒప్పందం ఏమవుతుంది? ఇదివరకు ఐడీబీఐకి చెల్లించిన కన్సల్టెన్సీ ఫీజు బూడిదలో పోసిన పన్నీరైంది. ఇప్పుడు ఎస్బీఐ క్యాప్స్‌కు మళ్లీ ఫీజు చెల్లించాల్సి వస్తున్నది. అట్టహాసంగా మొదలుపెట్టిన స్వాధీనం కాస్తా ప్రభుత్వ అసమర్థ నిర్వహణ వల్ల చిక్కుల్లో పడి దిక్కులు చూస్తున్నది. ముందుచూపు లేకుండా రుణం కోసం వెళ్లడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థ నిర్వహణకు నిలువెత్తు నిదర్శనం. స్వాధీనత పేరిట జరిగిన కుప్పిగంతుల పుణ్యమా అని ఇప్పుడు మెట్రో



భవిత ఊగిసలాటలో పడింది. అందుకు రేవంత్ బాధ్యత వహిస్తారా?కొవిడ్ కాలంలో సంస్థ ఎదుర్కొన్న నష్టాలను తగ్గించేందుకు గత సర్కార్ రూ.100 కోట్ల సాయం కూడా ప్రకటించింది. మొదటి దశను సజావుగా కొనసాగనిస్తూ, రెండో దశకు సిద్ధం కావాల్సిన తరుణంలో మొత్తమంతా తలకిందులు చేస్తూ సర్కార్ స్వాధీనానికి రేవంత్ ఒంటెత్తు పోకడలతో పరుగులు పెట్టారు. 'అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి' అనేట్టుగా రుణం రాకపోవడంతో బోల్తాపడ్డారు. ఇంతకూ రుణం ఎప్పుడొస్తుందో తెలియదు గానీ ఈలోగా బ్యాంకుకు నెలనెలా వడ్డీ కట్టక తప్పని పరిస్థితి. అదికాస్తా తడిసి మోపెడవుతున్నది. ఈనెల15 నాటికి సర్కార్ రూ.130 కోట్లు మిత్తీ రూపంలో చెల్లించాల్సి వచ్చింది. తనకు చెందాల్సిన భూమిని సర్కార్ వేలం వేసిందని అంటూ కోర్టుకు వెళ్లినందుకు ఎస్బీఐ మీద సీఎం నిర్వేతుకంగా కక్షగట్టారు. సర్కార్ ఖాతాలన్నీ ఉపసంహరించుకుని ప్రతీకారం తీర్చుకోబోతున్నారని వార్తలు వెలువడ్డాయి. ఇప్పుడు అదే బ్యాంకు అనుబంధ సంస్థ అయిన ఎస్బీఐ క్యాప్స్‌కు తాజాగా మదింపు బాధ్యతను అప్పగించాల్సి రావడం వైపరీత్యం. కొత్తగా జరిపే మదింపులో సంస్థ విలువ తగ్గినట్టుగా తేలితే ప్రభుత్వం ఎల్ అండ్ టీతో కుదుర్చుకున్న ఒప్పందం ఏమవుతుంది? ఇదివరకు ఐడీబీఐకి చెల్లించిన కన్సల్టెన్సీ ఫీజు బూడిదలో పోసిన పన్నీరైంది. ఇప్పుడు ఎస్బీఐ క్యాప్స్‌కు మళ్లీ ఫీజు చెల్లించాల్సి వస్తున్నది. అట్టహాసంగా మొదలుపెట్టిన స్వాధీనం కాస్తా ప్రభుత్వ అసమర్థ నిర్వహణ వల్ల చిక్కుల్లో పడి దిక్కులు చూస్తున్నది. ముందుచూపు లేకుండా రుణం కోసం వెళ్లడం కాంగ్రెస్ సర్కార్ అసమర్థ నిర్వహణకు నిలువెత్తు నిదర్శనం. స్వాధీనత పేరిట జరిగిన కుప్పిగంతుల పుణ్యమా అని ఇప్పుడు మెట్రో భవిత ఊగిసలాటలో పడింది. అందుకు రేవంత్ బాధ్యత వహిస్తారా? కొవిడ్ కాలంలో సంస్థ ఎదుర్కొన్న నష్టాలను తగ్గించేందుకు గత సర్కార్ రూ.100 కోట్ల సాయం కూడా ప్రకటించింది. మొదటి దశను సజావుగా కొనసాగనిస్తూ, రెండో దశకు సిద్ధం కావాల్సిన తరుణంలో మొత్తమంతా తలకిందులు చేస్తూ సర్కార్ స్వాధీనానికి రేవంత్ ఒంటెత్తు పోకడలతో పరుగులు పెట్టారు. 'అనుకున్నదొక్కటి.. అయ్యిందొక్కటి' అనేట్టుగా రుణం రాకపోవడంతో బోల్తాపడ్డారు. ఇంతకూ రుణం ఎప్పుడొస్తుందో తెలియదు గానీ ఈలోగా బ్యాంకుకు నెలనెలా వడ్డీ కట్టక తప్పని పరిస్థితి. అదికాస్తా తడిసి మోపెడవుతున్నది. ఈనెల15 నాటికి సర్కార్ రూ.130 కోట్లు మిత్తీ రూపంలో చెల్లించాల్సి వచ్చింది. తనకు చెందాల్సిన భూమిని సర్కార్ వేలం వేసిందని అంటూ కోర్టుకు వెళ్లినందుకు ఎస్బీఐ మీద సీఎం నిర్వేతుకంగా కక్షగట్టారు. సర్కార్ ఖాతాలన్నీ ఉపసంహరించుకుని ప్రతీకారం తీర్చుకోబోతున్నారని వార్తలు వెలువడ్డాయి. ఇప్పుడు అదే బ్యాంకు అనుబంధ సంస్థ అయిన ఎస్బీఐ క్యాప్స్‌కు తాజాగా ప్రభుపడింది. అందుకు రేవంత్ బాధ్యత వహిస్తారా?

# సంపాదకీయం

## కాడికి పట్టిన చీడ కాంగ్రెస్



ప్రజాస్వామ్య ప్రభుత్వాల చరిత్రలో రైతుల గురించి ఆలోచించిన పాలకులు అరుదు. ఆ అరుదైన వారిలో ముందు వరసలో ఉండే నాయకుడు కేసీఆర్. ఆరు దశాబ్దాల సమైక్య రాష్ట్రంలో ఆగమైన తెలంగాణ వ్యవసాయాన్ని తన తొమ్మిదిన్నరేండ్ల పాలనలో స్వర్ణయుగం చేశారు. భారతదేశ సమకాలీన చరిత్రలో ఏ పాలకుడు ఇంత స్వల్పకాలంలో వ్యవసాయరంగంలో ఇన్ని పథకాలు, పనులు చేపట్టి ఇంత మార్పు తీసుకువచ్చిన పరిస్థితి లేదు. కానీ నేడు కాంగ్రెస్ పాలనలో సాగు ఆగమైంది.. రైతు బతుకు గందరగోళమైంది. 2014 నాటికి తెలంగాణ వ్యవసాయ రంగ పరిస్థితి అగమ్యగోచరం. నిలకడలేని కరెంటు. నీళ్లు లేని సాగు. భరోసా లేని వ్యవసాయం. అందుకే ఈ రంగాన్ని వదిలేసిన చాలా మంది రైతులు బతుకుదెరువు కోసం ఇతర రంగాల్ని ఎంచుకున్నారు. దశాబ్దాల పాటు దగాపడి వ్యవసాయరంగాన్ని వదిలేసిన వారిని తిరిగి నాగలి పట్టేలా, వారిలో ఆత్మస్థైర్యం నిండేలా చర్యలు తీసుకున్న ఘనత కేసీఆర్‌ది. మొదట కరెంటు, ఆ తరువాత సాగునీరు, ఆ వెంటనే సాగు కోసం సావుకారి వద్ద అప్పులు చేయకూడదని ఏడాదికి ఎకరాకు రూ.10 వేలు రైతుబంధు, వ్యవసాయానికి ఉచితంగా 24 గంటల కరెంటు, మట్టిని నమ్ముకున్న రైతు ఏ కారణంతో మరణించినా ఆ కుటుంబానికి భరోసా ఉండేలా రూ.5 లక్షల రైతుబీమా, వంద శాతం పంటల కొనుగోళ్లు చేపట్టారు. దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో దగాపడి ఉద్యమించి వేరుపడి బాగుపడ్డ తెలంగాణ, కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి నట్టేట మునిగింది. కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా అందుతుందన్న నమ్మకాన్ని అన్నదాతలు కోల్పోయారు. పంట చేతికొచ్చే సమయానికి కూడా పెట్టుబడి సాయం అందకపోవడంతో రైతులు ఆందోళనలో చిక్కుకొన్నారు. అరకొర సాయం కూడా ఒక్కసారి ఇవ్వకుండా కాంగ్రెస్ నేతలు వేధిస్తున్నారు. గత ఫిబ్రవరిలో రైతుబీమా పథకం కింద ఎల్ఐసీకి చెల్లించాల్సిన రూ.441 కోట్లు ప్రీమియం చెల్లించలేదు. దీంతో 7606 మంది రైతులకు రూ.5 లక్షల చొప్పున రావాల్సిన బీమా పరిహారం ఆగిపోయింది. కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబీమాను ప్రజలు, రైతుల మనస్సుల నుంచి తప్పించాలని, ఈ జూన్ 2 నుంచి ఇంటింటికీ ఇందిరమ్మ బీమా 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ కవరేజ్ అని కాంగ్రెస్ నేతలు ప్రకటనలు గుప్పించారు. జూన్ 2 వచ్చింది.. పోయింది. కానీ రాష్ట్రంలో ఒక్క కుటుంబానికి కూడా బీమా చేయించలేదు. రైతుబంధు, రైతుబీమా పథకాలు అంతర్జాతీయంగా యూఎన్‌వో ప్రశంసలు అందుకున్న అద్భుతమైన పథకాలు. ప్రపంచంలో ప్రభావం చూపిన 20 అత్యుత్తమ పథకాల్లో ఇవి రెండు నిలబడ్డాయి. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రెండింటి మనుగడనూ ప్రశ్నార్థకం చేసింది. కాంగ్రెస్ నయవంచక పాలకులు మేడిగడ్డ బరాజ్‌లోని రెండు పిల్లర్లకు మరమ్మతులు చేయకుండా పడావుపెట్టారు. 90 శాతం పూర్తయిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తి చేయకుండా పనులు నిలిపివేశారు. ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యం అమ్ముకొనేందుకు రైతులు కల్లాల్లో పడిగాపులు కాయాల్సిన దుస్థితి నెలకొన్నది. ఇప్పుడు మళ్లీ యూరియా కోసం బారులు తీరాల్సి వస్తున్నది. యూరియా యాప్ రద్దు చేయాలని రైతులు ఉద్యమిస్తున్నారు. కానీ ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదు. సరైన ప్రణాళిక లేక, కేంద్రంతో సమన్వయం చేసుకోవడం చేతగాక కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా కోసం గుమిగూడుతున్న రైతుల నుంచి తప్పించుకొనేందుకు యాప్‌ను తీసుకువచ్చింది. యాప్‌లో యూరియా ఎలా బుక్ చేసుకోవాలో అర్థం కాక రైతన్నలు ఆందోళనలో ఉంటే ఇప్పుడు యాప్ ద్వారా బుక్ చేసుకొని, యూరియా కోసం షాప్‌నకు వెళ్తే అక్కడ యూరియా లేదని చెప్తున్నారు. యూరియా కోసం వెళ్లిన రైతులకు ఇతర పురుగు మందులు అంటగడుతున్నారు. వాటిని కొంటేనే యూరియా ఇస్తామని అదనపు భారం మోపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతుధర వెంట్రుక మందం పెంచి, ఎరువుల ధరలు భారీగా పెంచుతూ, కంటితుడుపుగా సబ్సిడీ ఎరువులు అంటూ కాకిలెక్కలు చెప్తున్నది. ఎన్నికల ప్రచారసభలో ప్రతి గింజా కొంటాం. ప్రతి క్వింటాలుకూ రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కుర్చీ ఎక్కిన తర్వాత రైతులకు మోసమే తప్ప చేసిన సాయం దక్కలేదు. కాంగ్రెస్ సర్కార్ మొదట రుణమాఫీని, ఆ వెంటనే రైతుభరోసా ఎగ్గొట్టింది. తర్వాత దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వబోమని చేతులు ఎత్తేసింది. అత్యధికంగా రైతులు సాగు చేసే దొడ్డు రకాలను పక్కనబెట్టి, కేవలం సన్న వడ్లకే బోనస్ అంటూ సరికొత్త నాటకానికి తెరలేపింది. ఇక ఇప్పుడు ఆ సన్న వడ్లలో కూడా కేవలం ఏడు రకాల వెరైటీలకే రూ.500 బోనస్ ఇస్తామంటూ కొర్రీలు పెడుతున్నది. భౌగోళికంగా తెలంగాణలోని 33 జిల్లాలల్లో ఒక్కో ప్రాంతంలో ఒక్కో రకమైన ఎర్ర, ఒండ్రుమట్టి, నల్లరేగడి, లాటరైట్ భూములు ఉన్నాయి. ఇందులో ఒక్కో రకమైన నేలలో ఒక్కో రకమైన సన్న, దొడ్డు వడ్ల రకాలు పండుతాయి. ప్రభుత్వం సూచించిన రకాలు సాగుచేస్తే ఎకరాకు 15 నుంచి 20 బస్తాల దిగుబడి మాత్రమే వస్తుంది. రైతులకు అలవాటైన రకాలు సాగుచేస్తే ఎకరాకు 30 నుంచి 35 బస్తాల దిగుబడి వస్తుంది. ప్రధానంగా సన్నరకాలకే బోనస్ ఇస్తామని చెప్పి, అవే సాగు చేయాలని చెప్పడం ద్వారా ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఎగ్గొట్టడం, సన్నరకాలు మార్కెట్లోకి వస్తే వాటికి బహిరంగంగా డిమాండ్ ఉన్న నేపథ్యంలో వ్యాపారులే వాటిని కొనుక్కుంటారు. అప్పుడు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయాల్సిన పరిస్థితి అనేది ఉండదు. అందుకే ప్రభుత్వం ఏకంగా 30 సన్న రకాలను బోనస్ జాబితా నుంచి తొలగించడం వెనుక అతి పెద్ద కుట్ర దాగి ఉన్నది. పంటల బీమా పథకం అంటూ ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర వరకూ హడావుడి చేసింది.

Printed by **SIRIGIRI VARADARAJU**, and published by **SIRIGIRI VARADARAJU**, on behalf of **SIRIGIRI VARADARAJU**, and printed at: Kranthi Publications, D.NO.2-504/1 **Aditya Nagar** Colony, Arasavilli, Srikakulam, Srikakulam dist. ANDRA PRADESH STATE -532 401, **Published at** : Kranthi Publications ,D.NO.2-504/1, Srikakulam dist, ANDRA PRADESH STATE -532 401 Editor : **SIRIGIRI VARADARAJU**, Email: navataramraju@gmail.com, **Cell : 9959007255, 834084777**